

## మందుబాబులకు సామాజిక శిక్ష

గర్మిళ్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా జడ్జి సామాజిక శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నలుగురికి మంచిర్యాల బస్టాండ్ ఐదు రోజులు శుభ్రం చేయాలని, అలాగే 14 మందికి ట్రాఫిక్ విధులు ఐదు రోజులు చేయాలని, మరో 8 మందికి రూ. 17,500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.



తయారైన వర్మీ కంపోస్టు

### ఎరువుతో ఉపాధి

- సేంద్రియ సాగుతో భూమికి రక్ష
- వ్యవసాయ క్షేత్రంలో వర్మీకంపోస్టు ఎరువు తయారీ
- నాణ్యతతో ఉండడంతో పలు ఆర్డర్లు
- ఆర్టీసీ కార్గో ద్వారా ఇతర జిల్లాలకు రవాణా

5




### బెంబేలెత్తిస్తున్న వానరాలు, శునకాలు

- బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు
- గుంపులు గుంపులుగా దాడి

5

# కార్పొరేషన్ దిశగా అడుగులు

- మంచిర్యాల మున్సిపాలిటీ అప్‌గ్రేడేషన్
- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్‌బాబు
- నస్పూర్ మున్సిపాలిటీ సహా 6 గ్రామాలు విలీనం
- కార్యాచరణ ప్రారంభించిన అధికారులు






మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం

మున్సిపల్ కార్పొరేషన్ మ్యాప్

మంచిర్యాల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపాలిటీ ఇక కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ కానుంది. ఈ మేరకు ఈ నెల 19న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అసెంబ్లీలో మంచిర్యాలను మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలతోపాటు హాజీపూర్ మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటుకు కలెక్టర్ కుమార్ దీపక్ రెండు నెలల క్రితం ప్రతిపాదనలు పంపారు. దీనిపై స్పందించిన సీడీఎంఏ కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన పూర్తి వివరాలు పంపాలని ఆదేశిస్తూ నెల క్రితం మున్సిపల్ అధికారులకు లేఖ రాసింది. ఈ మేరకు రెండు మున్సిపాలిటీలు, ఆరు గ్రామాల్లో జనాభా, ఓటర్లు, కుటుంబాలు, ఆదాయ వనరులు, తదితర అంశాలపై అధికారులు సర్వే సైతం ప్రారంభించారు. సర్వే నివేదిక ప్రభుత్వానికి అందగానే ఫిబ్రవరిలోగా కార్పొరేషన్‌గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**మంచిర్యాలకు ప్రత్యేక స్థానం..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మంచిర్యాల పట్టణానికి ప్రత్యేక స్థానం ఉంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతోపాటు రైల్వే మార్గం అందుబాటులో ఉంది. మొదటి సారిగా 1956లో మంచిర్యాల మున్సిపాలిటీగా ఏర్పాటు కాగా, అప్పటి నుంచి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోంది.

2016లో మంచిర్యాల పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత మరింతగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం 36 వార్డులతో ఉన్న మంచిర్యాల విద్య, వైద్య సదుపాయాలకు నిలయంగా ఉంది. మంచిర్యాల చుట్టు పక్కల బొగ్గు బావులు, సిరామిక్ ఇండస్ట్రీలతో పాటు, విద్యుత్ పరిశ్రమలు ఉన్నాయి. వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా పేరుంది.

జిల్లా కేంద్రంగా ఏర్పడిన నాటి నుంచే మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతోంది. నూతన మండలాల ఏర్పాటు సందర్భంగా చుట్టు పక్కల గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తారని ప్రజలు భావించారు.

**జనాభా ప్రాతిపదికే ప్రమాణం..**

జనాభా ప్రాతిపదికన మంచిర్యాలను మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నూతనంగా ఏర్పాటైన నస్పూర్ మున్సిపాలిటీతోపాటు హాజీపూర్ మండ లంలోని వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట, చందనాపూర్, నర్సింగాపూర్, నంనూర్ గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటే జీవో నెంబర్ 571 ప్రకారం 2.5 నుంచి 3 లక్షల జనాభా అవసరం ఉం టుంది. ఈ విషయంలో కొంచెం అటు ఇటుగా ఉన్నా కార్పొరేషన్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

అలాగే 2011 జనాభా లెక్కల ప్రకారం మంచిర్యాల మున్సిపాలిటీలో 36 వార్డులకుగాను 87,153 మంది జనాభా ఉండగా, నస్పూర్‌లో మున్సిపాలిటీలో 25 వార్డులకు 76,641, అయితే 2021లో అధికారుల గణాంకాల ప్రకారం మంచిర్యాల మున్సిపాలిటీలో లక్షా 50 వేలు, నస్పూర్‌లో 91,427, జనాభా ఉంది. అలాగే విలీన గ్రామాల్లో కనీసం 13వేల జనాభా వరకు ఉంటుందని అంచనా. 2022 ప్రకారం చూస్తే రెండు మున్సిపాలిటీలు, విలీన గ్రామాల్లో మొత్తం జనాభా 2,54,000 మంది ఉన్నారు. ఈ మూడేళ్లలో ఆయా స్థానిక సంస్థల పరిధిలో మరింతగా జనాభా పెరగడం, 150 చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉండటంతో కార్పొరేషన్ ఏర్పాటుకు పరిస్థితులు అనుకూలిస్తున్నాయి.

మిగతా 5వ పేజీలో..

## అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయాలి

కలెక్టరేట్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సమీకృత కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ అధికారులతో సమావేశం నిర్వహించారు. మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, సెప్టిక్ ట్యాంకులు తదితర నిర్మాణ పనులపై అధికారులు రోజు గుత్తేదారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 31 లోగా పనులు పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఈఈ స్వామిరెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకరావాలి




సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో కలెక్టర్ కుమార్‌దీపక్, తదితరులు

కలెక్టరేట్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉషోదయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలకు హాజరై మాట్లాడారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి ఈ నెల 27వ తేదీ నుంచి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయిలో జరుగనున్న పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతివృత్తులతో యువతకు ఉపాధి



సర్టిఫికెట్లు అందిస్తున్న డైరెక్టర్ దివ్యా రావు

శ్రీరాంపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : చేతి వృత్తులతో యువతకు ఉపాధి లభిస్తుందని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ చేతివృత్తుల డైరెక్టర్ దివ్యా రావు అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణను పొందుతున్న మహిళలకు నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర జౌళిశాఖ అందించే కార్డులతో మహిళలు తయారు చేసిన వృత్తులను దేశవ్యాప్తంగా మార్కెటింగ్ చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర జౌళిశాఖ డిజైనర్ రాజేశ్, మందమర్రి ఏరియా డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, సీనియర్ పీవో కాంతారావు, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాకు చెందిన శిక్షకులు, మహిళలు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

గర్మిళ్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల మున్సి పాలిటీని మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రకటించినం దున శుక్రవారం పట్టణంలోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచిర్యాలలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జాతీయ మాలమహానాడు నాయకులు

## అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

కలెక్టరేట్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలమహానాడు నాయకులు దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు, జయరాజ్‌లు మాట్లాడుతూ దేశాన్ని మతాల పేరుతో విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం మరోసారి తన నిజ స్వరూపాన్ని పార్ల మెంట్ సాక్షిగా బయట పెట్టిందన్నారు. వెంటనే అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు శంకర్, శరత్, రామస్వామి, శ్రీనివాస్, నర్సింగ్, పాల్గొన్నారు.

**కోటపల్లి, (ఆంధ్రజ్యోతి):** పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్ పట్ల హేళనగా మాట్లాడడం సమంజసం కాదని, ఆయన క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ చెన్నూరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చెన్నూరి రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన మాటలు ఉన్నాయన్నారు. సుందిళ్ల అశోక్, నగేష్, రాజేష్, మధుకర్, శంకర్, శివ, సాగర్, రాకేష్, రవితేజ , సతీష్ పాల్గొన్నారు.

**జన్నారం, (ఆంధ్రజ్యోతి):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేశారు. కాంగ్రెస్ నాయకులు పసివుల్లా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రియాజుద్దీన్, రాజన్న, పాషా, రమేష్, రవి, రాజేష్, ఇమ్రాన్, మోసిన్, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి):** కోల్‌బెల్ట్ రోడ్డుపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దళిత సంఘాల నాయకులు దహనం చేశారు. అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించారు. అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ప్రజలందరికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మొయ్య రాంబాబు, వీరస్వామి, రామన్న, రాజయ్య పాల్గొన్నారు.



జన్నారంలో అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## వన దర్శిని కార్యక్రమం




విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీ అధికారులు

జన్నారం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం వన దర్శిని కార్యక్రమంలో భాగంగా కవ్వాల అభయా రణ్యంలోని మైసమ్మ కుంటతో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించారు. అటవీ శాఖ అధికారులు జంతువులు, పక్షులు, వృక్షాలు, మొక్కల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అడవిని రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్, ఎఫ్ఎస్‌వో రవి, హన్మంతరావు, బీట్ అధికారి ముజీబుద్దీన్, రుబీనా, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన వెల్ బేబీ షో

శ్రీరాంపూర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి) : ఏరియాలోని నస్పూర్ డిస్పెన్సరీలో శుక్రవారం నిర్వహించిన వెల్ బేబీ షో అలరించింది. పిల్లల ఆరోగ్య విషయాలను వైద్యులు పరీక్షించారు. ముఖ్య అతిథులుగా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, సేవా అధ్యక్షు రాలు మాలతి హాజరయ్యారు. చిన్నారులకు మంచి అలవాట్లు నేర్పించాలని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పి. రమేష్‌బాబు, సీనియర్ పీవో కాంతారావు, వైద్యులు మురళీధర్, లోకనాథ్ రెడ్డి, మనీషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశం మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

## వైద్య సిబ్బందితో డీఎంహెచ్‌వో సమావేశం

గర్మిళ్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో శుక్రవారం డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ మెడికల్ ఆఫీసర్‌లు, సూపర్‌వైజర్లు, స్టాఫ్‌నర్సులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపంతో బాధపడే ఐదు సంవత్సరాల పిల్లల వివరాలను నమోదు చేయాలన్నారు. ఐదు సంతవ్సరాలలోపు పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు సంఖ్యను ఆసరాగా చేసుకుని అంగన్ వాడీ కార్యకర్తలు సీడీపీవోలతో సమీక్ష చేసుకుని వంద శాతం సామ్ నమో దు చేయాలని ఆదేశించారు. జిల్లాలో సికిల్ సెల్ పరీక్షలు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నందున రెండు రోజుల్లో టార్గెట్‌లను పూర్తి చేయాలని ఆదేశిం చారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. డాక్టర్‌లు సుధాకర్‌నాయక్, అనిత, కృపాబాయి, అరుణప్రశాంతి, డీపీవో ప్రవళిక, బుక్కా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల శాంతియుత ర్యాలీ

నస్పూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ నుంచి ప్రధాన రహదారి వరకు శాంతియుత ర్యాలీని నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత, ప్రధాన కార్యదర్శి రాజన్నలు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందన వచ్చే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. శిబిరాన్ని ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు చెన్నూరి సమ్మయ్య, బుర్రి సతీష్, సీపీఎం నాయకులు సంకే రవి, గోమాస ప్రకాష్, దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, జడల యామిని, సామల ఉమారాణిలు సందర్శించి సంఘీభావం తెలిపారు.




నస్పూర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగుల ర్యాలీ

## నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి

### నేర సమీక్ష సమావేశంలో సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి శిక్షలు పడేలా కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి రెండు జిల్లాల పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలతో జూమ్ మీటింగ్ ద్వారా వార్షిక నేర సమీక్ష నిర్వహించారు. ప్రతీ కేసును డీసీపీ, ఏసీపీ, సీఐల స్థాయిలో సమీక్షించాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణను త్వరగా పూర్తి చేయాలన్నారు. నిరంతరం పెట్రోలింగ్‌తో పాటు ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధా లు కలిగి ఉండాలని, నేరాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కొత్త సంవత్సరంలో అధికారుల పని తీరును బట్టి గ్రేడింగ్ ఇస్తామన్నారు. ఆయా ఠాణాల పరిధిలో రౌడీలు, అసాంఘిక శక్తులు, మావోయిస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డయల్ 100పై వెంటనే స్పందించాలన్నారు. గంజాయి, పేకాట, పీడీఎస్ బియ్యం రవాణా, నాటు సారా, ఇతర వైట్ కాలర్ నేరాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పెద్దపల్లి డీసీపీ చేతన, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సీ రాజు, ఎస్‌సీ ఏసీపీ రాఘవేంద్రరావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఇంటెలిజెన్స్ ఏఓ తసాస్ మాలిక్, ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

## క్రైం కార్నర్

### పాముకాటుతో యువకుడి మృతి


రాములు (ఫైల్)

భీమిని, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖర్జీభీంపూర్ గ్రామానికిచెందిన జనగామ రాములు (37) అనే యువకుడు పాముకాటుతో శుక్రవారం ఉదయం మృతిచెందాడు. అక్కలపల్లి వివాహ వేడుకలో గురువారం రాత్రి టెంటు సామగ్రి వేసి అక్కడే ఆరుబయట పడుకున్నాడు. అర్ధరాత్రి పాము కాటువేసింది. స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చి చికిత్స కోసం కాగజ్‌నగర్‌కు, అక్కడి నుంచి మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య సుజాత, కూతురు ప్రవశ్విని, కొడుకు నవతేజ్ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

### జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య


చౌదరిరూపేష్ (ఫైల్)

చింతలమానేపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): గూడెం గ్రామానికి చెందిన చౌదరి రూపేష్ (25) గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూపేష్ జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి పడిపోయాడు. పొలం పనులు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు రూపేష్ లేపే ప్రయత్నం చేయగా అప్పటికే మృతిచెందాడు. మృతుడి తండ్రి మొండి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఇస్లావత్ నరేష్ తెలిపారు.

### అనారోగ్యంతో విద్యార్థిని మృతి

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జన్కాపూర్‌లో గల బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థి తొర్రం వెంకటలక్ష్మి(19) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందింది. బెజ్జూరు మండలం అందుగులగూడ గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి బీసీ కాలేజీ హాస్టల్‌లో ఉంటూ స్థానిక శ్రీనిధి కళాశాలలో డీఈడీ చదువుతోంది. అనారోగ్యంతో కొన్నిరోజుల క్రితం గ్రామానికి వెళ్లింది. ఇంటి నుంచే కాలేజీకి రాకపోకలు చేసింది. జిల్లాకేంద్రంలో జరుగుతున్న పరీక్షల నేపథ్యంలో వారం కిందట హాస్టల్‌కు వచ్చింది. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురైంది. విద్యార్థులు గమనించి 108కు అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

### చికిత్స పొందుతూ యువకుడి మృతి


సంజీవ్(ఫైల్)

కాసిపేట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మద్దిమాడకు చెందిన భూనేని సంజీవ్(35) బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహించే సంజీవ్ అనారోగ్యం బారినపడ్డాడు. దీంతో ఏడు నెలల క్రితమే ఉద్యోగాన్ని భార్యకు బదిలీ చేయించాడు. అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.

### టేకు కలప పట్టివేత


ఏలేజ్ శ్రీరాంపూర్‌లో పట్టుకున్న టేకు కలప

నస్పూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఊరు శ్రీరాంపూర్ చెందిన ఒకరి గోదాంలో అక్రమంగా దాచిపెట్టిన టేకు కలపను శుక్రవారం అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. పేపర్ ప్లేట్ తయారీ గోదాంలో దాచిన టేకు దుంగలను అటవీ శాఖ విజిలెన్స్ విభాగం (హైదరాబాద్) ఎఫ్ఆర్ఓ నరేందర్, మంచిర్యాల ప్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ రమాదేవి, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రత్నాకర్ అధికారుల బృందం దాడి చేశారు. పేపర్ ప్లేట్స్ మధ్యలో దాచిపెట్టిన టేకు దుంగలను సీజ్ చేశారు. వీటి విలువ దాదాపు రూ.3 లక్షల వరకు ఉంటుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ముందస్తు సమాచారంతో అక్రమంగా నిల్వ చేసిన కలప పట్టుకున్నట్లు తెలిపారు.

### విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

కన్నెపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బొత్తపల్లి గ్రామానికి చెందిన రవి అనేవ్యక్తి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. శుక్రవారం ట్రాక్టర్‌తో దమ్ము (జంబు)కొడుతుండగా పొలంపై 11కేవీ విద్యుత్ వైర్లు కర్రల సహాయంతో ఉన్నాయి. గమనించని రవి ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తుండగా కర్రకు తగిలి విద్యుత్ తీగలు రవిపై పడడంతో విద్యుత్ షాక్ గురయ్యాడు. గమనించిన స్థానికులు మంచిర్యాలలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. రవి హైద్రాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

### ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జైపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇందారం బస్టాండ్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సుంకరి మల్లయ్య (64) మృతి చెందాడు. బస్టాండ్ వద్ద మల్లయ్య రోడ్డు దాటుతుండగా గోదావరిఖని వైపు నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. స్థానికులు మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు

కాసిపేట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వరిపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి 8 మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్న కొండబత్తుల తిరుపతి, నవనందుల వెంకటేష్,అక్కనపల్లి లక్ష్మీపతి, పత్తిపాక ప్రవీణ్, గుండ సంతోష్, ఏదుల తిరుపతి, గుండ రాజేందర్, సామల సాయిరాంలను అరెస్టు చేసి తహసీల్దార్ భోజన్న ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

### వాహనాలకు వేలం

బెల్లంపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పలు నేరాల్లో జప్తు చేసిన 9 ద్విచక్ర వాహనాలకు ఈ నెల 24న బెల్లంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం కోసం బెల్లంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

### ట్రాక్టర్ల మధ్య ఇరుక్కొని యువకుడి మృతి

దండేపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మదాపూర్ గ్రామానికి చెందిన మంత్రి శేఖర్(34) రెండు ట్రాక్టర్ల మధ్య ఇరుక్కొని మృతి చెందాడు. శేఖర్ శుక్రవారం సాయంత్రం గుడిరేవు గోదావరి నదిలో ఇసుక నింపుకొని వస్తుండగా నదిలో ట్రాక్టర్ దిగబడింది. మరో ట్రాక్టర్‌కు తాడు కట్టి లాగే ప్రయత్నం చేశారు. రెండు ట్రాక్టర్ మధ్య శేఖర్ నిలబడగా ట్రాక్టర్ రివర్స్ రావడంతో రెండింటి మధ్య ఇరుకుపోయాడు. అక్కడే ఉన్న మరికొందరు ట్రాక్టర్ మధ్యలో ఇరుకుపోయిన శేఖర్‌ను బయటికి తీసి లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించే లోపు మృతి చెందాడు. ఎస్సై ఉదయ్‌కిరణ్ సంప్రదించగా ప్రమాదంపై ఫిర్యాదు అందలేదని తెలిపారు.

### తలసేమియా వైద్య పరీక్షలు

మందమర్రిరూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సికిల్‌సెల్ తలసేమియా రక్త పరీక్షలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్త సుశీల రక్తపరీక్షలు చేశారు.

# తొలి ప్రయత్నంలో ప్రభుత్వ కొలువు

- కోచింగ్ లేకుండా ప్రిపరేషన్
- ప్రతిభ చాటిన పలువురు అభ్యర్థులు
- వార్డు అధికారులుగా నియామకం

"ప్రభుత్వ కొలువు కొట్టాలంటే ఎంతో కష్టపడి చదువాల్సి ఉంటుంది. 2022లో గ్రూపు-4 పరీక్షరాసి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో వార్డు అధికారులుగా ఎంపికయ్యారు పలువురు. వీరి విజయాలు రానున్న తరాల వారికి సోపానాలు నిలుస్తున్నాయి."

\- కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

#### ప్రణాళికాబద్ధంగా చదివాను..



పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నాను. తొలి ప్రయత్నంగా గ్రూపు-4పరీక్ష రాశాను. నిత్యం పేపర్ చదవటం, జనరల్‌నాలెడ్జ్ కోసం పట్టు పెంచుకున్నాను. కనీసం 12గంటల పాటు అన్ని అంశాలపై ప్రిపేరయ్యాను. తొలి ప్రయత్నంలోనే ప్రభుత్వం ఉద్యోగం సాధించటం ఎంతో సంతోషంగా ఉంది. ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు.

-ఎ.మానుష, జగిత్యాల

#### సొంత ఊరులోనే ఉద్యోగం..



నేను పుట్టింది కాగజ్‌నగర్‌లోనే. అయితే ఇక్కడే ప్రభుత్వం ఉద్యోగం రావటం చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వ కొలువు సాధించాలన్న సంకల్పంతో చదవడం ప్రారంభించాను. జీకేపై పట్టు పెంచుకునేందుకు నిత్యం పేపర్లు చదివాను. తొలిప్రయత్నంలో ఉద్యోగం సాధించాను. అదికూడా సొంత ఊరులోనే ఉద్యోగం వచ్చింది. మాటల్లో చెప్పలేని ఆనందం.

\- జంపాల సాయి సుమంత్, కాగజ్‌నగర్

#### పోటీ పరీక్షల పేపర్లతోనే..



పోటీ పరీక్షల పేపర్ల ఆధారంగా ప్రిపేరయ్యాను. అలాగే గ్రూపు-4లో వచ్చే అంశాలపై సమగ్రంగా చదివాను. చదివిన అంశాలపై నిత్యం పట్టు పెచ్చుకున్నాను. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా 2022 గ్రూపు-4 పరీక్ష రాశాను. తొలి ప్రయత్నంలోనే జాబ్ రావటం గర్వంగా ఉంది. కుటుంబ సభ్యులంతా కూడా సహకరించారు.

-వైరాగడే సవిత, ఆసిఫాబాద్

#### వసతులను సద్వినియోగం చేసుకుంటూ..



తనకున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ చదివాను. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రభుత్వం కొలువు కొట్టడం చాలా సంతోషంగా ఉంది. ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. నిత్యం పేపర్లు చదివాను. ప్రభుత్వ కొలువు కోసం 2022లో పరీక్ష రాశాను. తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాను. చాలా సంతోషంగా ఉంది. ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. కుటుంబ సభ్యులంతా కూడా సహకరించారు.

-అనీల్ కుమార్, వాంకిడి

### జీపీ భవన నిర్మాణాలకు భూమిపూజ

దహెగాం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వాడ, పీపీరావుకాలనీ గ్రామపంచాయతీ భవననిర్మాణాలకు శుక్రవారం కాగజ్‌నగర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ సిద్దాలదేవయ్య భూమిపూజచేశారు. ఒక్కో గ్రామపంచాయతీ భవననిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తోగేష్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు సంతోష్‌గౌడ్, భీమన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వే త్వరగా పూర్తి చేయాలి

వాంకిడి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కనర్గాం, ఖమాన గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వే చేస్తున్న అవాసాలకు, వార్డులకు ఒక రోజు ముందే సమాచారం అందించాలన్నారు. లబ్ధిదారులు ఇంటివద్ద ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా పకడ్బందీగా చేయాలన్నారు. అనం తరం నర్సరీ పనులను పరిశీలించారు. నర్సరీల్లో బ్యాగ్‌ఫిల్లింగ్ సకాలంలో పూర్తిఅయ్యేలా పంచాయతీకార్యదర్శులు, క్షేత్ర సహాయకులు చూడాలన్నారు. ఎంపీడీవో వెంట ఏపీవో శ్రావణ్ ఉన్నారు.

### కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

మందమర్రిటౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హైపవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని శుక్రవారం ఐఎఫ్‌టీయూ అనుబంధ కార్మికసంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు మందమర్రిలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండీజాఫర్ మాట్లాడుతూ కాంట్రాక్టుకార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు. వారంరోజులుగా సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు. వెంటనే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు.

## కాగజ్‌నగర్-సిర్పూరు(టి) రోడ్డుకు మరమ్మతులు


కాగజ్‌నగర్ ఎన్టీఆర్ చౌరస్తాలో చేస్తున్న ప్యాచ్ వర్క్


పెద్దవాగు సమీపంలో పూర్తి చేసిన ప్యాచ్ వర్క్

కాగజ్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్-సిర్పూర్(టి) ప్రధానరోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఆర్అండ్‌బీ అధికారులు రూ.10లక్షల నిధులతో మరమ్మతు పనులు ప్రారంభించారు. పదిహేను రోజులుగా రోడ్డుమరమ్మతు పనులు చేస్తున్నారు. పనులు వేగంగా చేపడుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మినారాయణ మాట్లాడుతూ రూ.10లక్షలతో కాగజ్‌నగర్-సిర్పూరు(టి) ప్రధాన రోడ్డుపై గుంతలను పూడ్చేందుకు తాత్కాలికపనులు చేస్తున్నామన్నారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన ఎంపీడీవో

కెరమెరి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేజీబీవీని శుక్రవారం ఎంపీడీవో అమ్జద్‌పాషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ, విద్యార్థుల వసతులగురించి అడిగితెలుసుకున్నారు. స్టోర్ రూంలో నిల్వఉన్న బియ్యం, కూరగాయాలను పరిశీలించారు. నూతన మెనూప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచిం చారు. నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ వాటర్‌హీటర్ చెడిపోయి సంవత్సరాలు అయింద న్నారు. మినరల్ వాటర్‌లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలి పారు. జిల్లాఅధికారుల దృష్టికితీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## 120 ట్రిప్పుల ఇసుక సీజ్

రెబ్బెన, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరానగర్‌లో శుక్రవారం రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న 120 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశామని తహసీల్దార్ రాంమోహన్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఇందిరానగర్ లేతన గూడ సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏడీ గంగాధర్, ఆర్ఐ జయలక్ష్మి, కానిస్టేబుళ్లు అంజన్న, శ్రీనివాస్ తదితరలున్నారు.

## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

- మురికి కాలువల్లో తొలగించని పూడిక
- విజృంభిస్తున్న దోమలు
- రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- పట్టించుకోని అధికారులు


రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

బెజ్జూరు, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. రోడ్లపైన మురుగునీరు పారుతూ దుర్వాసన వెదజల్లుతోంది. సరైన డ్రైయినేజీ వ్యవస్థ లేకపోవడంతో రహదారిపై మురుగునీరు నిలుస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు నిదర్శనమే మండలంలోని ఎల్కపల్లి గ్రామం. గ్రామపంచాయతీల పాలకవర్గం కాలపరిమితి పదినెలల క్రితం ముగిసింది. అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. అయితే అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోగ్రామంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

**ఎన్నాళ్లీ అవస్థలు..**

ఎల్కపల్లి గ్రామంలో గతంలో నిర్మించిన మురికి కాలువలు ప్రస్తుతం పూర్తిగా పూడికతో నిండిపోయాయి. మురుగు నీరు వెళ్లకపోవడంతో రోడ్డుపై ప్రవహించి దుర్గంధం వెదజల్లుతోందని గ్రామస్తులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మురికి కాలువల్లో పూడికను తొలగిస్తే మురుగు నీరు బయటకు రాకుండా ఉంటుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. ఈ విషయమై గతంలో పలుమార్లు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.


మురికి కాలువలో తొలగించని పూడిక




## ఆర్కే7 గనిని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంఎస్

శ్రీరాంపూర్, డిసెంబర్ 20(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే7 గనిని హైదరాబాద్ రీజియన్-2 డిప్యూటీ డీఎంఎస్(ఎలక్ట్రికల్) రాజీవ్ ఓంప్రకాష్‌వర్మ శుక్రవారం తనిఖీచేశారు. మొదటిషిఫ్ట్‌లో వచ్చిన ఆయన గనిలోనికి దిగి పనిప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రూపు ఏజెంట్ రాజేందర్, గ్రూప్ ఇంజనీర్ రవి చరణ్, గని మేనేజర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి**

ఉద్యోగులు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే6గనిపై మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సంస్థ మనుగడ కొనసాగించాలంటే నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి ముష్కె సమ్మయ్య, గనిమేనేజర్ తిరుపతి, మల్టిడిపార్ట్‌మెంటల్ కమిటీసభ్యులు కె కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


గని లోనికి దిగుతున్న అధికారులు

### కార్మికుల డిమాండ్లు ప్రస్తావించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): త్వరలో సీఎండీ బలరాంతో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సొంతింటి కల, పెర్క్స్‌పై ఐటీ మాఫీ వంటి డిమాండ్లను ప్రస్తావించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన బావులు సాధించుకునేందుకు సీఐటీయూ సిద్ధంగా ఉందని, కార్మికులు కలిసి రావాలని ఆయన కోరారు. అనంతరం సీఐటీయూ ఆందోళనల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్లబాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీసీడబ్ల్యూయూ-ఐఎఫ్‌టీయూ)నాయకులు కోరారు. ఈ మేరకు వారు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు హైదరాబాద్‌లో వినతిపత్రం అందించారు. సింగరేణిలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టుకార్మికులకు ఐదువేల రూపాయల బోనస్‌ను వెంటనే చెల్లించాలని, ఖాళీగాఉన్న క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని,తదితర సమస్యలు ప్రస్తావించారు. కార్యక్రమంలో జీఎల్‌బీకేఎస్‌అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఎస్‌సీసీ డబ్ల్యూయూ అధ్యక్షుడు జె సీతారామయ్య, కార్యదర్శి ఎండీ రాసుద్దీన్, తదితరులున్నారు.

### సింగరేణి డేలో నిరసనలు తెలుపండి

శ్రీరాంపూర్, డిసెంబర్ 20(ఆంధ్రజ్యోతి): ఈనెల23న నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ ఉత్సవాలలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలు, జెండాలతో నిరసనలు తెలుపాలని సింగరేణి కాంట్రాక్ట్‌కార్మిక సంఘం(ఎస్‌సీకేఎస్-సీఐటీయూ) డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ అన్నారు. శ్రీరాంపూర్‌లోని ఓసీపీలో కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో డివిజన్ సహాయకార్యదర్శి కాజీపేట రాజేశం, సంపత్, సమ్మన్న, ప్రభాకర్, రాకేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల రక్షణకు పాటుపడతాం: జీఎం

శ్రీరాంపూర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులరక్షణకు ఎల్లవేళలా పాటుపడతామని ఏరియాజీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. ఏరియా వర్క్‌షాప్‌లో శుక్రవారం వార్షిక రక్షణ పక్షోత్సవాలు నిర్వహించగా, కార్పొరేట్ జీఎం (సెంట్రల్‌వర్క్‌షాప్స్) డిదామోదర్‌రావు, బెల్లంపల్లి రీజియన్‌జీఎం(రక్షణ) రఘుకుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ఎస్ఎంపీ, ఎస్‌వోపీపై పూర్తిఅవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత రక్షణకు పరికరాలు ధరించాలన్నారు. నిర్దేశిత బొగ్గుఉత్పత్తి సాధనకు కృషిచేయాలని సూచించారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీజీఎం(వర్క్‌షాప్) రవీందర్ పాల్గొన్నారు.

### సంస్థ మనుగడకు ఉద్యోగులు పాటుపడాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): సంస్థ మనుగడకు ఉద్యోగులు పాటుపడాలని ఎస్‌వోటుజీఎం ఎన్ సత్యనారాయణ, ఎస్ఈ (ఐఈడీ) కిరణ్‌కుమార్ అన్నారు. ఆర్కే5 గనిపై నిర్వహించిన మల్టిడిపార్ట్‌మెంటల్ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అంకితభావం, సమష్టికృషితో నిర్దేశిత బొగ్గుఉత్పత్తి,నాణ్యత, ఉత్పాదకత పెంచవచ్చని తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, మేనేజర్లు తిరుపతి, సుధీర్ కుమార్ ఝా, పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కులు రక్షిస్తున్న ఏఐటీయూసీ

శ్రీరాంపూర్, డిసెంబర్ 20(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను తమ యూనియన్ నిరంతరం రక్షిస్తోందని ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా పేర్కొన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. అనేక హక్కులను తాము గుర్తింపు యూనియన్‌గా సాధిస్తే అవగాహన లేని సీఐటీయూ నాయకులు అవాస్తవాలు చెబుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమావేశంలో నాయకులు వంగరి రాజేశ్వర్‌రావు, బాలకృష్ణ, అఫ్రోజ్ ఖాన్, చంద్రమౌళి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇవ్వొద్దు

మందమర్రిటౌన్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇవ్వొద్దని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం కేకే1 డిస్పెన్సరీలో నిర్వహించిన వెల్‌బేబీషో కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటివెల్ బేబీషోల ద్వారా పిల్లలకు మానసికవికాసంపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు స్వరూపరాణిదేవేందర్, ఎస్‌వోటూజీఎం విజయ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కేకే1 డిస్పెన్సరీలో సెల్‌కౌంట్ మిషన్‌ప్రారంభం

మందమర్రిటౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మందమర్రిలోని కేకే1 డిస్పెన్సరీలో శుక్రవారం ఏరియా జీఎం దేవేందర్ రక్తపరీక్షలు నిర్వహించే సెల్‌కౌంట్ మిషన్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మెరుగైన రక్తపరీక్షలు చేయడానికి ఈ మిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, డీసీఎంవో నాగేశ్వర్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ దిశగా అడుగులు

3వ పేజీ తరువాయి

### హామీ ఇచ్చి మరిచిన గత ప్రభుత్వం...

మంచిర్యాలను కార్పొరేషన్‌గా మార్చేందుకు సాధ్యా సాధ్యాలపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆరా తీసింది. నస్పూర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలను విలీనం చేస్తూ మంచిర్యాలను కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని 2019 మార్చిలో గోదావరిఖని పర్యటనకు వచ్చిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఇందులో భాగంగా అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్... జనాభా, ఆర్థిక ప్రాముఖ్యతపై నివేదిక ఇవ్వాలని 2019 ఏప్రిల్ 23న ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్పటి కలెక్టర్ భారతీ హోళికేరి నివేదికను ప్రభుత్వానికి అందజే శారు. అయితే ఐదు సంవత్సరాలు గడిచినా కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఇదిలా ఉండగా 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మంచి ర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మంచిర్యాలను మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటిం చారు.

### లాభ నష్టాలు...

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు కానుండటంతో కలిగే లాభ, నష్టాలను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తే ప్రత్యేక నిధులు రావడంతో నగరం అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ లాంటి పథకాల్లో ఎంపిక చేయనుండటంతో రూ. 100 కోట్ల మేర అదనపు నిధులు సమకూరే అవకాశం ఉంది. నగరాలకు మంజూరయ్యే నిధులు కూడా అందనున్నాయి. ప్లాన్ గ్రాంటు, నాన్ ప్లాన్ గ్రాంటులతోపాటు 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రానున్నాయి. కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తే మరిన్ని పరిశ్రమలు ఏర్పాటై, యువతకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉంటాయి. అలాగే కార్పొరేషన్‌గా మారితే కొంతమేర నష్టాలు సైతం ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విలీన గ్రామాల్లో ఇప్పుడున్న ఇంటి పన్నులు ఇప్పుడు కాకపోయినా ఒకటి, రెండు సంవత్సరాల్లో రెట్టింపయ్యే అవకాశాలు ఉంటాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఎరువుతో ఉపాధి

- సేంద్రియ సాగుతో భూమికి రక్ష
- వ్యవసాయ క్షేత్రంలో వర్మీకంపోస్టు ఎరువు తయారీ
- నాణ్యతతో ఉండడంతో పలు ఆర్డర్లు
- ఆర్టీసీ కార్గో ద్వారా ఇతర జిల్లాలకు రవాణా

బెల్లంపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎరువుతోనూ ఉపాధి పొందుతున్నాడు బెల్లంపల్లి పట్టణానికి చెందిన దాసరి రఘు. వ్యవసాయ రంగంలో 40 ఏండ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన వర్మీకంపోస్ట్ తయారు చేస్తున్నారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేస్తున్నాడు.

సేంద్రియ ఎరువులు వాడితే భూసారం పెరిగి నేల తల్లికి రక్షణగా ఉంటుంది. భావితరాలకు ప్రయోజనం కలిగించిన వారవుతాం. ప్రస్తుతం విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దీంతో పర్యావరణానికి హానీ కలగడంతోపాటు భూసారం దెబ్బతింటోంది. అధిక దిగుబడులే ధ్యేయంగా రైతులు వివిధ రసాయన ఎరువులు వాడుతున్నారు. భూసారాన్ని పెంచి నాణ్యమైన దిగుబడులను తీయాలంటే సేంద్రియ ఎరువులతోనే సాధ్యం. ఇందుకు వర్మీ కంపోస్టు ఎరువు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.



తయారైన వర్మీ కంపోస్టు

### ● వర్మీ కంపోస్టు తయారీ

వ్యవసాయ వ్యర్థాలు, పశువుల పేడను సేకరించి వానపాములతో కలిపి వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నాడు. సుమారు నెల రోజుల పాటు రెండు టన్నుల వ్యవసాయ వ్యర్థాలు, ఆవు పేడ నిల్వ చేస్తే ఒక టన్ను వర్మీకంపోస్టు తయారవుతుంది. అనంతరం కిలోకు రూ.8 నుంచి 10 వరకు విక్రయిస్తున్నాడు.

వర్మీ కంపోస్టును 40 కిలోల బ్యాగులో ప్యాక్ చేసి జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లోని ఆయా గ్రామాలకు ఆర్టీసీ కార్గో ద్వారా సరఫరా చేస్తున్నారు. వర్మీ కంపోస్టు నాణ్యతగా ఉండడంతో ఎక్కువగా ఆర్డర్లు వస్తున్నాయి. కరీంనగర్, వరంగల్ వంటి ప్రాంతాల రైతులకు వర్మీ కంపోస్టును సరఫరా చేస్తున్నాడు. 20 ఏండ్లుగా నాణ్యమైన వర్మీ కంపోస్టును తయారు చేస్తూ అవసరమైన వారికి అందిస్తున్నాడు.



వర్మీకంపోస్టు ఎరువును పరిశీలిస్తున్న రైతు దాసరి రఘు

### వర్మీకంపోస్టుతో అధిక దిగుబడులు

వర్మీకంపోస్టు ఎరువు వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చు. అంతేకాకుండా భూసారం పెరగడంతో పాటు పంట దిగుబడి బాగా వస్తుంది. ఒకప్పుడు భూమి లో సేంద్రియ పదార్థం ఎక్కువగా ఉండడం వల్ల వాన పాముల సంచారం అధికంగా కనిపించేది. దీంతో నేల సారవంతమయ్యేది. ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు రసాయన ఎరువులు వాడుతుండడంతో మట్టికి ఆ ప్రయోజనాలు దూరమయ్యాయి. ఈ క్రమంలో వ్యవసా య వ్యర్థాలు, పశువుల పేడ, వానపాములతో వర్మీకం పోస్టు తయారు చేసి రైతులకు సరఫరా చేస్తున్నా.

**- దాసరి రఘు, రైతు, బెల్లంపల్లి**

### న్యూస్ బాక్స్

#### 23న వాలీబాల్ ఎంపిక పోటీలు

గర్మిళ్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల మైదానంలో ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని డీవైఎస్‌వో రాజ్‌వీరు, ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, కోశాధికారి గాజుల శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 1-1-2007 సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, బోనఫైడ్, పదో తరగతి మెమో, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో రావాలని సూచించారు.

#### వివాహానికి ఆర్థిక సహాయం

జన్నారం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పద్మ - భూమేష్ కూతురు వివాహానికి శుక్రవారం మాజీ ఎంపీటీసీ దర్శనాల వెంకటస్వామి గ్రామ పెద్దలు పెరుగు లింగన్న చేతుల మీదుగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద యువతి వివాహానికి మరికొందరు ముందుకు వచ్చి సహాయం చేయాలన్నారు. శ్రీనివాస్, శివాజీ, గంగాధర్, నాగేష్, రాజమౌళి, రాజన్న, వెంకటి, దేవా పాల్గొన్నారు.

### డిజిటల్ తరగతులు ప్రారంభం



ప్రారంభిస్తున్న ఓరియంట్ యూనిట్ హెడ్ బాల గిరిధర్

కాసిపేట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఏవీ పాఠశాలలో డిజిటల్ తరగతులను ఓరియంట్ సిమెంట్ కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిధర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు దృశ్య శ్రవణం ద్వారా విద్యార్థులకు పాఠాలు సరళంగా అర్థమవుతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌కుమార్, హెచ్‌ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి అభినందన



విద్యార్థిని పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి గంగాధరి అంజిని అభినందించారు. గుడిరేవు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థితోపాటు గైడ్ ఉపాధ్యాయురాలు సల్మాను పాఠశాల ఆవరణలో అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజశేఖర్, అనిత, లచ్చన్న, నరేందర్ పాల్గొన్నారు.

### రంగోళి పోటీలు

భీమారం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శుక్రవారం భీమారం పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ రంగోళి, మ్యాథ్స్ టెస్ట్, క్విజ్, వ్యాసచరన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఎంఈవో సురేష్ బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలి

బెల్లంపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇంది రమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని 1, 4, 11, 20 వార్డుల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు, చైర్‌పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి పరిశీ లించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్ర మంలో ఇందిరమ్మ ఇండ్లకు అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టమన్నారు. ప్రభుత్వం నిరు పేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు. అధికారులు నిర్ణీత గడువులోగా కేటాయించిన ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.

**కన్నెపల్లి, (ఆంధ్రజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జజ్జరవెల్లి, కన్నెపల్లి, జన్కాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. జజ్జరవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు కామన్ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం అందించాలని సూచించారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఎంపీడీవో శంకర్, ఉపాధ్యాయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రిరూరల్, (ఆంధ్రజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో గణపతి పేర్కొన్నారు. సండ్రోన్‌పల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. అందుగులపేటలో ఎంపీడీవో రాజేశ్వర్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు.

### టీఎన్‌జీవో చెన్నూరు యూనిట్ కార్యవర్గం

చెన్నూరు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు యూనిట్ తెలం గాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కమిటీని జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. యూనిట్ అధ్యక్షుడిగా కుమురం అభిషేక్, ఉపాధ్యక్షుడిగా కెంసరపు కిరణ్, సెక్రటరీగా వేణు గోపాల్, ట్రెజర ర్‌గా తాజుద్దీన్, ఈసీ మెంబర్‌గా ఆఫియా షెర్లిన్‌లను ఎన్నుకున్నారు. మల్లయ్య, శ్రీపతి బాపు తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

హాజీపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలో గురువారం జరిగిన సీఎం కప్ రెజ్లింగ్ పోటీల్లో ముల్కల్ల సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. అలుగు సూరి అఖిల్ ప్రథమ, మగిల్లి చందు ద్వితీయ స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్స్ సాధించారన్నారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. వైస్‌ప్రిన్సిపాల్ నగేష్, జేపీపీ రమ్యరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న బీజేపీ

తాండూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పని చేస్తోందని జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ విమ ర్శలు చేస్తుందన్నారు.

### సీఐటీయూ మండల కార్యవర్గం

భీమిని, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా రాజారాం హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. నూతన కమిటీలో నిర్మల, కవిత, లక్ష్మీ, నాగోబాయి, సుశీల, లక్ష్మక్క, రాంబాయి, మల్లక్క పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

జైపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఎంపీవో శ్రీపతి బాపురావు పేర్కొన్నారు. శుక్రవారం రామారావుపేట, ఇందారం గ్రామాల్లో పర్యటించారు. నెలాఖరులోగా వంద శాతం పన్నులను వసూలు చేయాలన్నారు. రోజు 50 ఇండ్లకు తగ్గకుండా ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.

### రేపు ట్రినిటీలో రామానుజన్ ఒలింపియాడ్ టెస్ట్




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి మనోహర్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్

కరీంనగర్ టౌన్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రముఖ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి పురస్కరించుకొని పదోతరగతి విద్యార్థులకు ట్రినిటీ రామానుజన్ ఒలింపియాడ్ టెస్టును ఆదివారం నిర్వహిస్తున్నట్లు ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో పదో తరగతి విద్యార్థులకు లెవల్-1 పరీక్షను నిర్వహించగా 12,356 మంది పరీక్ష రాశారన్నారు. వారిలో 2,368 మంది విద్యార్థులు లెవల్-2కు అర్హత సాధించారని, వారికి ఈనెల 22న ఒలింపియాడ్ టెస్టును నిర్వహిస్తామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్, ఏసీ బాయ్స్ క్యాంపస్, ఏసీ గర్ల్స్ క్యాంపస్‌లలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. లెవల్-2 పరీక్షలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ 7,500, తృతీయ 5,000, చతుర్థ 3,000, పంచమ 2,000 అందజేస్తామన్నారు. అలాగే ఆరు నుంచి 10 ర్యాంకుల వారికి 1,500, 20 మందికి 1,000 రూపాయల చొప్పున ప్రదానం చేయడంతో పాటు మెమోంటో, ప్రశంసాపత్రాలను అందజేస్తామన్నారు. లెవల్-2 పరీక్షల్లో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాలలో 10 నుంచి 100శాతం వరకు ఫీజు రాయితీ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని పదోతరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సెమిస్టర్ తరగతులకు హాజరుకావాలి

బెల్లంపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న 2, 4, 6 సెమిస్టర్ల తరగతులకు విద్యార్థులు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1,3,5 సెమిస్టర్లు పూర్తి చేసుకున్న బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు గమనించాలని సూచించారు. 1,3,4 సెమిస్టర్లకు సం బంధించి వాయిదాపడిన మూడు పరీక్షలు ఈనెల 27,28,30 తేదీల్లో జరుగుతాయన్నారు.

### సూపాకలో మారమ్మ జాతర



చెన్నూరు గోదావరి నదికి తీసుకువచ్చిన అమ్మవారి విగ్రహాలు

కోటపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సూపాక గ్రామంలో శుక్రవారం మారమ్మ జాతర ప్రారంభమైంది. మారమ్మ, లక్ష్మీదేవి విగ్రహాలను గ్రామస్థులు పల్లకిలో చెన్నూరు గోదావరి నదికి కాలినడకన చేరుకున్నారు. అనంతరం ఉత్తరవాహిని గోదావరి నదిలో అమ్మవారి విగ్రహాలకు పుణ్యస్నానాలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. శనివారం అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు. మాజీ సర్పంచు కాశెట్టి సతీష్‌కుమార్, యూత్ అధ్యక్షుడు కొడిశెట్టి రాజు, గట్టు పురుషోత్తం, మహేష్, సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

### హెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు




హెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్

గర్మిళ్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 1999లో పాల్ విగ్ డి క్యార్లీన్ దంపతులు హైస్కూల్‌ను స్థాపించారు. ఆగస్టు 21న మార్గరేట్ విగ్ చేతుల మీదుగా ప్రారంభించారు. పేద బడుగు బలహీన వర్గాల, అనాథ పిల్లలకు ఈ పాఠశాల 25 సంవత్సరాలుగా విద్యనందిస్తోంది. పలు జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా విద్యార్థులు వచ్చి ఆశ్రయం పొంది చదువుకున్నారు. వంద మందికి పైగా ఉపాధ్యాయులు, సంరక్షకులు, సహాయక సిబ్బంది ఉపాధి పొందుతున్నారు. శనివారం కూడా వేడుకలు జరగనున్నాయి. సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## బెంబేలెత్తిస్తున్న వానరాలు, శునకాలు

● బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు ● గుంపులు గుంపులుగా దాడి

**కోతులు, శునకాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి... చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు... పదుల సంఖ్యలో తిరుగుతూ దాడికి పాల్పడుతున్నాయి... జిల్లాలోని భీమారం, దండేపల్లి, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో విజృంభిస్తున్నాయి... కోతులు ఇండ్లలోకి చొరబడి సామగ్రిని చిందవందర చేస్తున్నాయి... కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనదారులను, నడుస్తూ వెళేవారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి...**

భీమారం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : భీమారం మండల కేంద్రంలో కోతులు, కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. వాటి బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు ఇండ్లలోకి దూరి సరుకులను చిందర వందర చేస్తున్నాయి. కుక్కలు, కోతుల బెడద నుంచి తప్పించుకునే యత్నంలో కొందరు కింద పడి గాయాల పాలవుతున్నారు. కుక్కలను, కోతుల బెడద నుంచి తప్పించాలని గ్రామంలోని యువకులు, ప్రజలు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కలు, కోతుల బెడద నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇంటి నుంచి బయటికి వెళ్లాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఉదయం, రాత్రి సమయంలో పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో దుకాణాల ఎదుట, ఇండ్లపైకి కోతులు గుంపు గుంపులుగా సంచరిస్తున్నాయి. పంట పొలాల్లో ఎక్కడ చూచిన వానరాలు గుంపులు గుంపులుగా వస్తూ ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అధికారులు స్పందించి పల్లెలో కోతులను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): కోతుల బెడదతో సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న కార్మిక కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. నస్పూర్, నాగార్జున కాలనీలలో కోతులు సంచరిస్తూ కార్మికుల ఇండ్లలోకి చొరబడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఇంటి నుంచి బయటికి రావాలంటేనే భయాందోళన చెందుతున్నారు. గురువారం రాత్రి నాగార్జున కాలనీలోని 3327 క్వార్టర్‌లోకి చొరబడిన కోతులు ఇంట్లోని వస్తువులు చిందరవందర చేశాయి. ఇంట్లోని వారిపై దాడి చేశాయి. బయటికి వెళ్లగొట్టే ప్రయత్నం చేయడంతో ఇంటి ముందు షెడ్డుపైకి ఎక్కి రేకులను పగులగొట్టాయి. అజయ్ అనే కార్మికుడి ఇంటి ముందున్న షెడ్డును కూల్చివేశాయి. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వెనకాల ఉండడంతో ప్రమాదం జరుగలేదు. సింగరేణి యాజమాన్యం స్పందించి కోతుల బెడదను నివారించాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. కోతుల బెడదతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి బారి నుంచి కార్మిక కుటుంబాలను కాపాడాలని హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి వి. అనిల్ రెడ్డి కోరారు.



దండేపల్లిలో ఇండ్లపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్న వానరాలు



భీమారం మండల కేంద్రంలో సంచరిస్తున్న కుక్కలు



భీమారంలో ఇంటి వద్ద కోతుల గుంపు



కోతులు ధ్వంసం చేసిన వరండా




- ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 30,135 లబ్ధిదారులకు రూ.72,58,757సబ్సిడీ
- సిర్పూరు నియోజకవర్గంలో 41,619 లబ్ధిదారులకు రూ.1,00,08,972సబ్సిడీ
- నిరుపేదలకు లబ్ధి

కాగజ్‌నగర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుతన్న ఆరు గ్యారంటీల్లో ఒక్కటైన గృహజ్యోతి పథకం పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. జీరో బిల్లులు జారీ చేస్తుండటంతో బిల్లులు చెల్లించే అవసరం లేకుండా పోయింది. జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 30,135లబ్ధిదారులకు రూ.72,58, 757 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. సిర్పూరు నియోజకవర్గంలో 41,619లబ్ధిదారులకు రూ.1,00,08,972 సబ్సిడీ ప్రతినెలా అందుతోంది. జిల్లాలో నెలకు రూ.1,72,67,729 రాయితీని లబ్ధిదారులు పొందుతున్నారు. గృహజ్యోతికి జిల్లాలో 1,18,037 మంది దరఖాస్తులు చేసుకోగా ఇందులో అర్హులైన 73017మందిని ఎంపిక చేశారు. జీరో బిల్లింగ్ లబ్ధిదారుల్లో కూడా 200యూనిట్లు వరకు మాత్రమే ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీ తమకు ఎంతగానో ఉపయోగపడుతోందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

**● ఇవీ పూర్తి వివరాలు..**

గృహజ్యోతి పథకంలో ఆసిఫాబాద్, సిర్పూరు నియోజకవర్గాల్లో మండలాల వారీగా దరఖాస్తు దారులు వివరాలను పరిశీలిస్తే..

**ఆసిఫాబాద్ నియోజకవర్గంలో..**

| క్రమ సంఖ్య | సెక్షన్ | దరఖాస్తులు | అర్హులు | జీరో బిల్లు (లక్షల్లో) |
|---|---|---|---|---|
| 1. | ఆసిఫాబాద్ | 8288 | 2929 | 9,78,992 |
| 2. | ఆసిఫా/రూ | 7578 | 5065 | 1,22,74,462 |
| 3. | జైనూరు | 5443 | 2780 | 7,83,672 |
| 4. | కెరమెరి | 4662 | 3041 | 6,67,427 |
| 5. | రెబ్బెన | 8738 | 5694 | 14,68,727 |
| 6. | సిర్పూరు | 4125 | 2249 | 3,15,820 |
| 7. | తిర్యాణి | 4740 | 3316 | 5,68,715 |
| 8. | వాంకిడి | 7971 | 5061 | 12,47,942 |
| మొత్తం | | 51545 | 30135 | 7258757 |

**సిర్పూరు నియోజకవర్గంలో..**

| క్రమ సంఖ్య | సెక్షన్ | దరఖాస్తులు | అర్హులు | జీరో బిల్లు (లక్షల్లో) |
|---|---|---|---|---|
| 1. | బెజ్జూరు | 10776 | 7466 | 13,17,255 |
| 2. | దహెగాం | 7114 | 5453 | 10,50,966 |
| 3. | కాగజ్/రూ | 13313 | 8814 | 21,79,198 |
| 4. | కాగజ్‌నగర్ | 16154 | 7147 | 24,82,521 |
| 5. | కౌటాల | 12492 | 8233 | 21,23,387 |
| 6. | సిర్పూరు(టి) | 6643 | 4506 | 8,55,645 |
| మొత్తం | | 66,492 | 41,619 | 1,00,08,972 |

### అర్హులను ఎంపిక చేశాం..

-సి.నాగరాజు, డీఈఈ



గృహజ్యోతి పథకంలో దరఖాస్తులు చేసిన వారికి పోర్టల్‌లో ఎంపికైన జాబితా ద్వారా 200 యూనిట్లలోపు ఉన్న వారికి ఉచితంగా జీరో బిల్లు అందజేస్తున్నాం. ఇప్పటివరకు 95శాతం పూర్తి అయింది. అందరికీ వర్తింపజేస్తున్నాం. నెలకు జిల్లా లో రూ.1,72,67,729 రాయితీ పొందుతున్నారు. ఇంకా దరఖాస్తు లు చేసుకోని వారు ఉంటే ప్రభుత్వ పోర్టల్ తెరిచిన తర్వాత దరఖాస్తులు చేసుకోవచ్చు.

## బతుకమ్మ ఆడుతూ ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల నిరసన



బతుకమ్మ ఆడుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపడుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 11వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తంచేశారు. సమ్మెదీక్ష శిబిరాన్ని డీటీఎఫ్, పీఆర్టీయూ, టీయూటీఎఫ్, ఏఐవైఎఫ్, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ, టీఏజీఎస్, ఏఐఎస్ఏఫ్, పీడీఎస్‌యూ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక మాట్లాడుతూ ప్రభుత్వం తమను వెంటనే విద్యశాఖలో విలీనం చేసి రెగ్యూలర్ చేయాలని డిమాండ్‌చేశారు. శనివారం కలెక్టరేట్‌నుంచి అంబేద్కర్ చౌక్‌వరకుర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మధుకర్, సదాశివ్, శ్యాంసుందర్, శ్రావణ్, ఇన్నారెడ్డి, చిరంజీవి, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

● దిష్టిబొమ్మతో శవయాత్ర, దహనం



అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘం నాయకులు

బెజ్జూరు, డిసెంబరు 20: మండలకేంద్రంలో శుక్రవారం దళితసంఘాల ఆధ్వర్యంలో కేంద్రహోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానపర్చిన అమిత్‌షాను మంత్రి పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో ప్రధానవీధుల్లో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు రాం ప్రసాద్, తిరుపతి, పోశం, వాసుదేవ్ ఉన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్



సరుకులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

వాంకిడి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ పేర్కొన్నారు. శుక్రవారం గిరిజన ఆశ్రమ పాఠ శాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యా ర్థినుల ఆరోగ్యపరిస్థితులను అడిగితెలుకుసున్నారు. విద్యా ర్థినులకు అందిస్తున్న భోజన, మంచినీటి వసతులపై విద్యార్థినులను, ఉపాధ్యాయులను అడిగితెసుకు న్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. వంటశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వంటసామాగ్రిని శుభ్రంగా కడిగి వంటకాలు చేయాలన్నారు. విద్యార్థినులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురైన విద్యార్థి నులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమఫలితాలపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీటీడీవో రమాదేవి, జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సజీవన్, జిల్లాపౌరసరఫ రాల అధికారి వినోద్, తహసీల్దార్ రియాజ్ అలీ పాల్గొన్నారు.

## ప్రారంభమైన యాసంగి వరినాట్లు



వరినాట్లు వేస్తున్న మహిళలు

దహెగాం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం నుంచి యాసంగి వరినాట్లను ప్రారంభించారు. లగ్గాం, కొంచవెల్లి, దహెగాం గ్రామాల్లో నాటేస్తున్నారు. వరినాట్లతోపాటు పత్తి తీసేపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీలకొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది.

## మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

జైనూర్/సిర్పూర్(యు), డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలాల్లో శుక్రవారం అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిపైకప్పుల ఫొటోలను తీసిపేర్లను నమోదు చేసుకున్నారు.

అనంతరం అధికా రులు మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.

## ప్రయాణికులే ఆర్టీసీకి అండ



ప్రయాణికులకు పూలను అందజేస్తున్న డీఎం విశ్వనాథ్

ఆసిఫాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులే ఆర్టీసీకి అండ అని డిపోమేనేజర్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ప్రయాణి కుల మర్యాద దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్సులోని ప్రయాణికులకు గులాబీ పూలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ మనుగడలో ప్రయాణికుల పాత్రచాలా కీలకమన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో డ్రైవర్, కండక్టర్లు మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, అధికారులు, అసోసియేషన్ నాయకులు

రెబ్బెన, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్, సెపక్‌తక్రాపోటీల్లో క్రీడాకారులు రాణించాలని జిల్లా స్పోర్ట్స్ అధికారి మీనారెడ్డి తెలిపారు. శుక్రవారం రెబ్బెన మండలం గోలేటి టౌన్‌షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన షటిల్ బ్యాడ్మింటన్, సెపక్‌తక్రా, క్రీడా పోటీల ప్రారంభకార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని మారుమూల గ్రామాల్లో క్రీడాకారులను వెలికితీసి వారిని నైపుణ్యవంతమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దటానికి సీఎం కప్‌పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ వెంకటేష్, సెపక్‌తక్రా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాస్కర్, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరి వెంకటేశ్వర్లు, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ సంపత్ కుమార్, ప్రధానకార్యదర్శి కల్పన, సెపక్‌తక్రా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లేష్, చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉపేందర్, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### న్యూస్ బాక్స్

## మహిళా చట్టాలపై అవగాహన

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మాతృశ్రీ జూనియర్‌కళాశాలలో శుక్రవారం షీటీం ఆధ్వర్యంలో విద్యా ర్థులకు మహిళా చట్టాలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి డీసీఆర్బీ సీఐ కేశవులు పాల్గొని మాట్లాడారు. మహిళలు, యువతులపై హింస, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే షీటీంను సంప్ర దించాలన్నారు. మహిళల రక్షణకోసమే షీటీంలు పనిచేస్తున్నాయన్నారు. అత్యవసరసమయంలో 100కి గాని, షీటీంనెంబరు 8712670564కు సంప్రదిం చాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, షీటీంసభ్యులు సునీత, శ్రీలత పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

సిర్పూర్(యు), డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని మహగాం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని తూమ్రీగూడ, అలీగూడ గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.ఈ సందర్భంగా మహగాం ఎసీఆర్పి మండాడి గాగ్రు, ఉపాధ్యాయులు గెడం జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి,:** విద్యార్థులకు నాణ్య మైన విద్యనందించాలని ఎంఈవో జయరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని బాబాసాగర్, కార్రె బ్బెన, కేజీబీవీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్యపై ఆరా తీశారు. పాఠశాలల్లోని పలు రికా ర్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించా లని సూచించారు. అనంతరం కేజీ బీవీలో ఎంఈవోను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మార్షల్ ఆర్ట్స్ ఫ్లోర్ ప్యాడ్‌ల అందజేత

కాగజ్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ ఫ్లోర్‌ప్యాడ్‌లను ఆర్మీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శివ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. అలాగే ఫ్లోర్‌ప్యాడ్‌లను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తగ్గిన చలి తీవ్రత

ఆసిఫాబాద్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు రోజుల నుంచి చలితీవ్రత తగ్గుముఖం పట్టింది. సిర్పూర్(యు) మండలంలో 15.5డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కెరమెరిలో 17.4, తిర్యాణిలో 17.6, జైనూర్‌లో 18డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తిచేయాలి



సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజంపేట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది సంతోష్, నాగేందర్ పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠినచర్యలు తప్పవు

● ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అక్రమ వ్యాపారాలు చేస్తే కఠినచర్యలు తప్పవని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పీడీఎస్ బియ్యం, ఇసుక రవాణా, గుట్కా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా జూన్ నుంచి ఇప్పటి వరకు అక్రమంగా గుట్కాలు విక్రయించిన 44కేసులో 59మందిని అరెస్టు చేశామని, రూ.38లక్షల విలువగల గుట్కాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ రవాణాకు సహకరించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఫార్ములా వన్ రేస్‌పై కాంగ్రెస్ దుష్ప్రచారం



మాట్లాడుతున్న లెండుగురే శ్యాంరావు

కాగజ్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఫార్ములా ఈ రేసింగ్ నిధులు దుర్వినియోగం చేశారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని సిర్పూరు నియోజకవర్గ బీఆర్ఎస్ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలు చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రకటనలు చేయటం మానుకోవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మినాజ్, నక్క మనోహర్, శోభన్, పర్వతి అంజన్న, సైదు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ పోటీలు



ఎంపికైన విద్యార్థులతో అధికారులు

ఆసిఫాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని గిరిజన క్రీడాఆదర్శపాఠశాలలో జిల్లాయువజన, క్రీడాశాఖఆధ్వర్యంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న సీఎంకప్ పోటీలు శుక్రవారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖోతదితర పోటీల్లో జిల్లానుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన 403మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు అధికారులు ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమంలో డీవైఎస్‌వో రమాదేవి, జిల్లాగిరిజన క్రీడాధికారి మీనారెడ్డి, ఏసీఎంవో ఉద్ధవ్, ఏటీడీవో చిరంజీవి, జీసీడీవో శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## సంత్ గాడ్గే బాబా, బీమాబాయి వర్ధంతి



వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

వాంకిడి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ తల్లి బీమాబాయి, సంత్ గాడ్గేబాబా వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సంద ర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. నేటి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలిచిన వీరి సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు మహోల్‌కార్ అశోక్, మండల అధ్యక్షుడు జైరాం, అంబేద్కర్ సంఘం నాయకులు హంసరాజ్, విలాస్, రాజేంద్రప్రసాద్, మహేష్, సురేష్, దుర్గం మనోజ్, ప్రతాప్, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న యువకుడికి ఆర్థికసాయం

చింతలమానేపల్లి, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్బా ధరంపల్లి గ్రామానికి చెందిన గుర్లె నితిన్ కొన్నిరోజుల క్రితం బైక్‌ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఫూలే సేవా సమితి యూత్ సభ్యులు దాతల సహాయంతో ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా రూ.42,060జమచేసి యువకుడి వైద్యఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న యూత్ సభ్యులు